నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ గుడి చెరువు, ఇతర స్థలాల్లో ఏర్పాట్ల పరిశీలన
- హాజరైన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ టౌన్ : నిమజ్జన స్థలాన్ని పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 12 : వినాయక నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 16న వేములవాడలో వినాయక నిమజ్జనాన్ని నిర్వహించనుండగా, రాజన్న ఆలయ గుడిచెరువులో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులతో కలిసి పరిశీలించారు. వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. పోలీస్ అధికారుల సూచనలను మండపాల నిర్వాహకులు, యువత, ప్రజాప్రతినిధులు పాటించి సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులున్నారు.

సిరిసిల్లలో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 12: సిరిసిల్ల పట్టణంలోని మానేరు వాగు ప్రాంతంలో వినాయక నిమజ్జన వేడుకల ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 17న నిర్వహించనున్న నిమజ్జన వేడుకల సందర్భంగా మానేరు వాగులో నిమజ్జన పాండ్‌తో పాటు లైటింగ్, తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధుల నుంచి రూ.15 లక్షలు ఏర్పాట్ల కోసం కేటాయించామన్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, పట్టణ సీఐ కృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దార్నం అరుణ, డీఈ ప్రసాద్, ఏఈ నరసింహస్వామి, తదితరులున్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేయాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12: శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పండుగను ప్రశాంతంగా అర్ధరాత్రి ఒంటి గంట వరకే నిమజ్జనం పూర్తి చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో హామీ తీసుకున్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులను కలిసి సూచనలు చేశారు. గొడవలు పెట్టుకోకుండా సహకరించాలని కోరారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 12: తంగళ్లపల్లి మండలంలో వినాయక నిమజ్జనం, శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి సూచించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఒక గార్డెన్‌లో గురువారం వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడుతూ, మండలంలోని 30 గ్రామాల్లో 237 వినాయకులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారన్నారు. వినాయక శోభాయాత్రకు ఆటంకం కలిగితే డయల్ 100కు సమాచారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, మండపాల నిర్వాహకులున్నారు.

సిరిసిల్ల టౌన్: మానేరువాగు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ప్రధాన రహదారి విస్తరణ ఆపండి!

- దుకాణాలను బంద్ చేసిన వ్యాపారులు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు ఆది శ్రీనివాస్‌కు వినతి

వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారిలో మూసి ఉన్న దుకాణాలు

వేములవాడలోని తన నివాసంలో వ్యాపారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 12 : వేములవాడ పట్టణ ప్రధాన రహదారిని విస్తరించేందుకు ప్రభుత్వం ఇటీవల భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయడంతో విస్తరణ ప్రస్తుతానికి ఆపాలని వ్యాపారులు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో కలిసి కోరారు. తిప్పాపూర్ నుంచి రాజన్న ఆలయం వరకు మొదటి విడుతలో 80 అడుగుల మేర విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఇందుకు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్‌లో 242 మంది నిర్వాసితులుగా పేర్కొంటూ ఆగస్టు 7వ తేదీన కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో వ్యాపారులు గురువారం తమ దుకాణాలను మూసివేసి దాదాపు 100మంది ఆది నివాసానికి చేరుకున్నారు. పట్టణ విస్తరణలో భాగంగా ఇప్పటికే రెండు బైపాస్ రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయని, దీంతో ప్రధాన రహదారి వెంబడి రాజన్న ఆలయానికి ఇతర గ్రామాల నుంచి వచ్చే వారి సంఖ్య తగ్గిందని విప్ కు వ్యాపారులు వివరించారు. ప్రస్తుతానికి తమ వ్యాపారాలే అంతంతగా నడుస్తున్నాయని, మళ్లీ రహదారి విస్తరణతో తాము రోడ్డున పడతామని వేడుకున్నారు. రాజన్న ఆలయం పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం జరిగిన తర్వాత భక్తుల రద్దీ అధికంగా ఉండి తప్పని పరిస్థితిలో చేయాల్సివస్తే ప్రధాన రహదారిని విస్తరించేందుకు తాము ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయమని కూడా తెలిపారు. రహదారి విస్తరణ ఇప్పటికే ఆలస్యం అయిందని, పనులు చేయవలసిన అవసరం ఉందని వ్యాపారులతో విప్ సూచించారు. త్వరలోనే అధికారులతో సమావేశం ఉంటుందని కూడా తెలిపారు. తాము ఏ అధికారి వద్దకు వెళ్ళమని, మీ వద్దకే వస్తామని ఖరాకండిగా వ్యాపారులు చెప్పినట్లుగా తెలిసింది. అయితే, ప్రధాన రహదారిలో దుకాణాలను మూసివేసి రోడ్డు విస్తరణ ఆపాలని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే నివాసానికి వ్యాపారులు చేరుకోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

పింఛన్ పత్రాల పంపిణీ

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 12: మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఎఫ్ ఇన్సూరెన్సు, పింఛన్ మంజూరు పత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 350 మందికి ఈపీఎఫ్ ఖాతాలు తీసి ప్రతినెలా మున్సిపల్ ద్వారా సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. అనంతరం మేర్గు రామస్వామికి రూ.5,80,000, తుమ్మ బాలరాజు రూ.4,60,9 66, సిరిగిరి సురేశ్ రూ.4లక్షలు ఈపీఎఫ్ ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరు కాగా వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులున్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

చెక్కపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 12: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలతోపాటు దొంగల నియంత్రణకు చెక్ పెట్టవచ్చన్నారు. కేసుల పరిష్కారంలో సీసీ కెమోరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం ముదిరాజ్ కులస్తులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

రాజన్న హుండీ ఆదాయం రూ.1.8 కోట్లు

హుండీ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి భక్తులు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 12 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం ఒక కోటీ 82 లక్షల 33 వేల 710 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌పై నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో 150 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం, 14 కిలోల 700 గ్రాముల వెండి సమకూరినట్లు, ఈ ఆదాయం కేవలం 30 రోజులది మాత్రమేనని వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, శివరామకృష్ణ భజనమండలి సభ్యుల ఆధ్వర్యంలో 400 మంది భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వేములవాడ, సెప్టెంబర్ 12: క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని నాయకులు పుల్కం రాజు అన్నారు. గురువారం వేములవాడ మండల ఎస్జీఎఫ్ క్రీడలను రెండో బైపాస్ రహదారిలో ఆయన ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం కూడా అవసరమని తెలిపారు. ఇక్కడ పీడీలు హమీద్, రవీందర్ రావు, పీఈటీలు శ్రీనివాస్, దేవయ్య, జ్యోతి, రమేశ్, రవి తదితరులున్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 : గాలిపెల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో అండర్-14, 17 ఎస్జీఎఫ్ క్రీడాకారుల సెలెక్షన్లు రెండు రోజులపాటు నిర్వహించామని మండల విద్యాధికారి బన్నాజీ అన్నారు. గురువారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, 17 విభాగాల్లో విద్యార్థినులకు క్రీడలు నిర్వహించి ఎంపిక చేశామన్నారు. ఇక్కడ సంపత్ రావు, సాన బాబు, మామిడి శ్రీనివాస్, విద్యార్థులున్నారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 12 : విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎస్జీఎఫ్ బాలుర క్రీడలను గెలుపొందిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు.అండర్-14,17 విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు.

పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

వేములవాడ, సెప్టెంబర్ 12: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాలకు చెందిన పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు సత్యనారాయణ, పులి రాజాగౌడ్ గురువారం తెలిపారు. ఇందులో వేములవాడ అర్బన్ శాఖ అధ్యక్షుడిగా లావు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా, శ్రీపతి రాంప్రభు, అసోసియేట్ అధ్యక్షుడిగా వనమాల రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా యామ మాధవి, కార్యదర్శిగా గుజ్జుల నవీన్ ఎన్నికయ్యారని తెలిపారు. వేములవాడ రూరల్ అధ్యక్షుడిగా కోటోజు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా గడప మధూకర్, అసోసియేట్ అధ్యక్షుడిగా గాలింగంపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా కొల్లూరి వసంత, కార్యదర్శిగా ఉప్పుల మహేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. నూతనం కార్యవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిప్ప యాదగిరి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గన్నమనేని శ్రీనివాస్‌రావు, ఎడ్ల కిషన్, రాష్ట్ర బాధ్యులు మాన్వాడ శంకర్, కిరణ్, పులి రాజాగౌడ్, సూర్యనారాయణ, శ్రీకాంతరావు, సంఘం నాయకులు మాడిశెట్టి మహేశ్, ఆడెపు గోవర్ధన్, మల్లారెడ్డి, రుద్రవీణ, కాపీల్ల నరేశ్ తదితరులున్నారు.

చందుర్తి, సెప్టెంబర్12 : చందుర్తి మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడిగా పుప్పల శ్రీనివాస చారిని, ప్రధాన కార్యదర్శిగా కొడకంటి తిరుపతిని ఎన్నుకున్నట్లు పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ గురువారం తెలిపారు. పీఆర్టీయూ మండల అసోసియేట్ అధ్యక్షుడిగా కైరి లింగయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా స్వప్న, కార్యదర్శిగా రాకం రవి, రుద్రంగి మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడిగా పెరుమండ్ల హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా కాట్నపల్లి రమణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా జంగం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వడ్డేపల్లి శ్యామల, కార్యదర్శిగా పిట్టల పూర్ణిమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యార్థినులకు అవగాహన

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులకు అసాంఘిక కార్యకలాపాలపై ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, లైంగిక దాడులపై గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురి చేసినా 100కు గాని 1098కి డయల్ చేయాలని సూచించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ముస్తాబాద్, సెప్టెంబర్ 12 : నామాపూర్‌లో ఇటీవల మరణించిన మందుల నారాయణ కుటుంబానికి గూడెంకు చెందిన చిట్నేని మాధవీవెంకటేశ్వరరావు దంపతులు రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జూకంటి సుధాకర్ రావు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తాడెపు అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి నారాయణ, తాడెపు సురేశ్, మైనార్టీ సెల్ ఎండీ వకీల్, ఆకారం బాలచంద్రం, కడమంచి దేవేందర్, శివరాత్రి రాజు, నాయకులున్నారు.

అయ్యప్ప భక్తుల పాదయాత్ర

ముస్తాబాద్, సెప్టెంబర్ 12 : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప ఆలయం నుంచి శబరిమలై వరకు రాజుగురు స్వామి ఆశీర్వాదంతో మహా పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. నేడు ప్రారంభమైన పాదయాత్ర దీపావళి రోజున శబరిమలకు చేరుకుంటారని గురు స్వామి తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12: మలిదశ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త గొల్లపల్లికి చెందిన మారెల్లి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి పార్టీ నుంచి సాయహందేలా చూస్తామని భరోసానిచ్చారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు రమేశ్‌గౌడ్, దేవరెడ్డి తదితరులున్నారు.

నేడు మానాలలో మెగా హెల్త్‌క్యాంప్

రుద్రంగి, సెప్టెంబర్ 12: మానాల గ్రామంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా హెల్త్‌క్యాంప్‌ను నిర్వహిస్తున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావడానికి, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిపుణులైన వైద్యులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. హెల్త్‌క్యాంప్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియామకం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 12: వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి అనుబంధ గ్రామమైన గొల్లపల్లికి చెందిన అమరగొండ అజయ్‌ని జాతీయ బీసీ యువజన సంఘం కార్యదర్శిగా నియమించినట్లు బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన జాతీయ బీసీ అధ్యక్షుడు కృష్ణయ్య, యువజన అధ్యక్షుడు భరత్‌కుమార్‌కు అజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 12: తప్పిపోయిన బాలుడి ఆచూకీని 24గంటల్లో కనుగొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు టౌన్ సీఐ కృష్ణ గురువారం తెలిపారు. ఈ మేరకు సిరిసిల్ల పట్టణం గణేశ్‌నగర్‌కు చెందిన బాలుడు చాట్ల సుశాంత్ మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో బుధవారం తల్లి చాట్ల రచన ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల ఆధారంగా 24 గంటల్లోనే పట్టుకుని తల్లిదండ్రులకు అప్పజెప్పినట్లు సీఐ వెల్లడించారు.

బీజేపీ నిరసన

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 12: రాహుల్ గాంధీపై తెలుగు భాషను కించపరిచేలా మాట్లాడాలని అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బైటాయించి రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను పట్టణ సీఐ కృష్ణ అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

నిబంధనల మేరకు అనుమతివ్వాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 12 : నియమ, నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతివ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటిదాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఏఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇండస్ట్రీస్ ఏడీ భారతి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్, డీటీవో లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్‌రెడ్డి, సెస్ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, డీటీసీపీవో అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డీటీడీవో జనార్దన్, అధికారులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

రుద్రంగిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

రుద్రంగి/చందుర్తి, సెప్టెంబర్ 12: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చందుర్తి, రుద్రంగి మండలాల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని తమ మ్యానిఫెస్టోలో మాట ఇచ్చిందన్నారు. ఎనిమిది నెలలు గడుస్తున్న ప్రభుత్వం కాలయాపన చేస్తుందే తప్ప అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, ముఖేష్, శ్రీనివాస్, రవి, అమృత్‌లాల్, జలంధర్‌రెడ్డి, బాలకిషన్, రమేశ్, మీనాక్షి, శ్యామల, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయులు సంతకాల సేకరణ చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు రాంలింగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వంశీ కృష్ణ, రమేశ్, సరోజ, స్రవంతి, లలిత, తదితరులున్నారు.

మండపాల్లో కుంకుమ పూజలు, అన్నదానాలు

ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/గంభీరావుపేట/ వేములవాడ టౌన్, సెప్టెంబర్ 12: జిల్లాలోని వినాయక మండపాల వద్ద కొలువైన గణనాథుడికి భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నదానాలు చేశారు.

చందుర్తి, సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులున్నారు.

రాజన్న ఆలయంలో ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో మూలవిరాట్టు లక్ష్మీగణపతికి 11 మంది రుత్వికులచే విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన సిద్ధిబుద్ధి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలోని మండపం వద్ద అన్నదానం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు, నిర్వాహకులు సాయికుమార్, కదం రవికుమార్, వినయ్, నరేశ్, కేశవులు, భక్తులున్నారు.

కోనరావుపేట, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మహిళలు 108 నైవేద్యాలను సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నట్లు మహిళలు తెలిపారు.

'వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి'

కలెక్టరేట్, సెప్టెంబర్ 12 : రాష్ట్రంలో భారీ వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.6 వేల కోట్లు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వేణు మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో భారీ వర్షాలు కురిసి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సర్వే నెంబర్ 516లోని అపార్ట్‌మెంట్ నిర్మాణం బఫర్ జోన్‌లో ఉండగా దాని నిర్మాణానికి మున్సిపల్ అధికారులు అనుమతి ఇచ్చారని దానిని వెంటనే నిలిపివేయాలని ఖీమ్యానాయక్‌ను కోరారు. గురువారం అదనపు కలెక్టర్‌ను వేణు కలిసి వినతిపత్రం అందించారు. ఇక్కడ పంతం రవి, కడారి రాములు, మంద సుదర్శన్, సోమ నాగరాజు, అజ్జ వేణు తదితరులు ఉన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE RAJANNA SIRCILLA AT SIRCILLA
I.A.No. 479 of 2023
In
U/R A.S.No. of 2023
Between:-
Pandilla Narsa Goud @ Chinna narsa Goud
...Petitioner/Appellant
And
1. Madarapu Srinivas Reddy and others
...Res/Respondents
To,
R2. Shilla Yellaiah S/o. Mallaiah, aged 49 years, Occ: Agriculture, r/o. Boppapur v/o. Yellareddipet Mandal of Rajanna Sircilla District.

Whereas the above named petitioner **Pandilla Narsa Goud @ Chinna Narsa Goud** has made an application to this Court that, You are hereby directed to appear in this Court in person or through Advocate duly instructed on the **20th day of September, 2024 at 10-30 A.M.** to show cause against the application, failing which the said application will be heard and determined ex-parte.

// BY ORDER OF THE COURT //
Sd/- **E. BHARATH KUMAR,** Advocate
Sircilla. Cell: 8328141501.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

- ఎస్పీ అఖిల్ మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 12: ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుత్త పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ అఖిల మహాజన్ సూచించారు. గురువారం వేములవాడ మండలం అగ్రహారంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో మహిళల రక్షణ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్, డిగ్రీ, జేఎన్‌టీయూ కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థ